## ఉచిత వివాహ వేదికను సద్వినియోగం చేసుకోవాలి

కాచిగూడ, మే 3: యువకులు వరకట్నం తీసుకోకుండా వివాహాలు చేసుకోవాలని విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్ర చారి విజ్ఞప్తి చేశారు. శనివారం కాచిగూడ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు వరంగల్ భద్రకాళి టెంపుల్ రోడ్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత వివాహ వేదికను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నేడు నిర్వహించే వివాహ పరిచయ వేదికలో తెలంగాణ, ఏపీ, ఇతర రాష్ట్రాల యువతీ, యువకులు పాల్గొని వివాహ సంబంధాలు పెంపొందించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సమతామూర్తి విగ్రహ దర్శనం



కాచిగూడ: మే 3: ఆధ్యాత్మిక చింతనతోనే మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు సి.వినోద్ యాదవ్ అన్నారు. శ్రీ రామానుజ చార్య జయంతిని పురస్కరించుకొని శనివారం ముచ్చింతలలోని సమతా మూర్తి విగ్రహాన్ని దర్శించుకుని, రామానుజ చార్య జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి, త్రివేన్ కోర్ దేవాలయ బోర్డ్ సభ్యుడు కల్ హార్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గజల్ పుస్తకాల ఆవిష్కరణ



గజల్ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న తెలుగు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ వెల్దండ నిత్యానందరావు

రవీంద్రభారతి,మే3 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో గజల్ సాహిత్యవేదక హైదరాబాద్ గజల్ సదస్సు- ఆత్మ సమ్మేళనం, గజల్ పుస్తకాల ఆవిష్కరణ, ప్రతిభా పురస్కారాల ప్రదానం, గజల్ గాన లహరి, గజల్ కవి సమ్మేళనం శనివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వెల్దండ నిత్యానందరావు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి గజల్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురికి ప్రతిభా పురస్కారాలను అందజేశారు.

# టోలిచౌకి పోలీస్‌స్టేషన్ ప్రారంభం

**రేపటి నుంచి పూర్తి స్థాయిలో సేవలు**

**దక్షిణ, పశ్చిమ మండలం అడిషనల్ డీసీపీ ఇక్బల్ సిద్ధికి**





పోలీస్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న దక్షిణ, పశ్చిమ మండలం అడిషనల్ డీసీపీ ఇక్బల్ సిద్ధికి

మెహదీపట్నం, మే 3: ప్రజల శాంతిభద్రతల కోసం పోలీసు వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడంలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన టోలిచౌకి పోలీస్ స్టేషన్ శనివారం ప్రారంభించారు. రద్దీకి అనుగుణంగా కొత్త పోలీస్ స్టేషన్ కావాలని స్థానిక ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు నూతన పోలీస్ స్టేషన్‌కు ఆరు నెలల క్రితం పోలీసు ఉన్నతాధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అనుకోని కారణాలతో దీనిని వాయిదా వేశారు. కాగా నాలుగు రోజుల క్రితం నగర పోలీస్ కమిషనర్ సీవి ఆనంద్ టోలిచౌకి పోలీస్ స్టేషన్ గురించి అధికారిక ప్రకటన చేశారు. అయితే పోలీస్ స్టేషన్ లేకుండానే అధికారులను నియ మించడం జరిగింది. శనివారం టోలిచౌకి అజీజ్ బాగ్‌లో ఉన్న దుబాయ్ హౌస్‌ను టోలిచౌకి పోలీస్ స్టేషన్‌గా మార్చారు. దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ ఆదేశాలతో అదనపు డీసీపీ ఇక్బాల్ సిద్ధికి, టోలిచౌకి డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ లు టోలిచౌకి పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. సోమవారం నుంచి పూర్తి స్థాయిలో సేవలు అందుబాటులోకి రానున్నాయి. గోల్కొండ, ఫిలింనగర్, మెహిదీపట్నం పోలీస్ స్టేషన్ల ప్రాంతాల నుంచి కొన్ని ప్రాంతాలను వేరుగా చేసి టోలిచౌకి పోలీస్ స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేశారు.ప్రస్తుతం పోలీస్ స్టేషన్ల సరిహద్దులన్నీ గందరగోళంగా ఉన్నాయని స్థానికులు అంటున్నారు.

**గోల్కొండ ఏసీపీ డివిజన్‌ను టోలిచౌకి ఏసీపీ డివిజన్‌గా మార్పు**

టోలిచౌకి పోలీస్ స్టేషన్‌ను కొత్తగా ఏర్పాటు చేసిన పోలీసు ఉన్నతాధికారులు గోల్కొండ ఏసీపీ డివిజన్‌ను టోలిచౌకి డివిజన్ గా మార్చారు. ఈ డివిజన్ పరిధిలోకి గోల్కొండ, టోలిచౌకి, లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్లు వస్తాయి. అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులను సమన్వయ పరుస్తూ ప్రజలకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతల పర్యవేక్షణకు కృషి చేస్తానని ఏసీబీ సయ్యద్ ఫయాజ్ అన్నారు.



మొదటి ఫిర్యాదును తీసుకుంటున్న ఇన్‌స్పెక్టర్ రామ్ కిషన్

## మాజీ మంత్రి హరీష్‌రావుకు సన్మానం



నాంపల్లి నియోజకవర్గంలో ఓ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి టి.హరీష్‌రావును నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్, ఆసిఫ్ నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్న బత్ని లక్ష్మీనారాయణ ఘనంగా సన్మానించారు.

– మెహదీపట్నం, మే 3

## ఫీజు బకాయిలు చెల్లిండంలో ప్రభుత్వం విఫలం

కాచిగూడ, మే 3: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీసీ మహాసభ జాతీయ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం నింబోలి అడ్డ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి తేవడంతో అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా ఫీజు బకా యిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు కోర్సులు పూర్తి అయినప్పటికీ కళాశాలల యాజమా న్యాలు సర్టిఫికెట్లను ఇవ్వడంలేదని ఆరోపించారు. ఈ విషయంలో సీఎం స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.కృష్ణ, డాక్టర్ ప్రశాంత్ నిమ్కర్, సత్యపాల్ సింగ్,ముత్యాలరావు, భూషణ్ భాస్కర్, ప్రదీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజేందర్ పటేల్ గౌడ్ తదితరులు

## బతుకమ్మ కుంటను పునరుద్ధరించడం అభినందనీయం : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



బతుకమ్మ కుంట పునరుద్ధరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట, మే 3 : అన్ని అడ్డంకులు తొలగిపోయి బతుకమ్మ కుంటను ప్రభుత్వం పునరుద్ధరించడం అభినందనీయమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. బాగ్ అంబర్ పేట డివిజన్ బతుకమ్మ కుంటలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను డివిజన్ కార్పొరేటర్ బి.పద్మ వెంకటరెడ్డి, హైడ్రా అధికారులతో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శనివారం పరిశీలించారు. కుంటలో చేపడుతున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం అంబర్ పేట చుట్టుపక్కల ప్రాంతాల ఆడపడుచులు బతుకమ్మలను ఆడి చివరకు ఈ కుంటలో వేసేవారని చెప్పారు. అటువంటి కుంట మొత్తం ఆక్రమణలకు గురై కుంట కనిపించకుండా పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నో ఏండ్లుగా ఉన్న లిటికేషన్ పై కొట్లాడిన మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు ప్రేరణ, పట్టుదలతో ఈరోజు మళ్లీ బతుకమ్మ కుంటను పునరుద్ధరిస్తున్నారని చెప్పారు. బతుకమ్మ కుంటలో ఉన్న అన్ని లిటిగేషన్లను పరిష్కరించిన హైడ్రా అనే సంస్థ కుంట పునరుద్ధరణ పనులను చేపట్టిందన్నారు. ప్రభుత్వం కూడా కుంట అభివృద్ధికి రూ. 9 కోట్లను విడుదల చేసిందని, పనులు కూడా మొదలయ్యాయని పేర్కొన్నారు. ఒక మంచి పార్క్ గా అలాగే కుంటను పునరుద్ధరించడం పట్ల అంబర్ పేట ప్రజలంతా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారని వెల్లడించారు. త్వరలోనే పనులు పూర్తవుతాయని ఆశిస్తున్నట్టు చెప్పారు.







## సెలూన్‌లకు ఉచిత కరెంట్ కట్ ..

# భారం మోపుతున్న కాంగ్రెస్



సెలూన్‌లో హెయిర్ కటింగ్ చేస్తున్న అనిల్

చార్మినార్, మే 3: చిరు వ్యాపారులపట్ల గత బీఆర్ఎస్ ప్రభుత్వం చూపిన ఔనాత్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చిదిమేస్తుంది. కొన్ని వర్గాల వారితోపాటు నాయీ బ్రాహ్మణులకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తూ వారి ఆర్థిక బలోపేతానికి కృషి చేసింది. ఎన్నికల అనంతరం రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల నడ్డిపై భారం మోపుతూ కరెంట్ చార్జీలు వసూళ్లను ప్రారంభించింది. గత ఆరు నెలలుగా కరెంట్ బిల్లులు జారీ చేస్తూ, పెండింగ్ బకాయిలను చెల్లించాలని హుకుం చేస్తున్నారు.

**వంద యూనిట్ల వరకు ఉచితం :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాయీ బ్రాహ్మణులకు నెలలో వంద విద్యుత్ యూ నిట్ల వరకు ఉచిత కరెంట్‌ను అందించారు. అపై అదనపు యూనిట్లకు బిల్లులు చెల్లించాలని ప్రభుత్వం సూచించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంత వరకు విద్యుత్ శాఖ సిబ్బంది సెలూన్ షాపులకు ఆ నియమాలను వర్తింపజేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. వంద విద్యుత్ యూనిట్ల ఉచితంపై ప్రభుత్వ ఆదేశాలు ఇంకా మాకు అందలేదు. ప్రతి నెలా విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిందే అంటూ విద్యుత్ సిబ్బంది గత ఆరు నెలలుగా బిల్లులు వసూళ్లు చేస్తున్నారు.

**ముందస్తు సమాచారం లేదు :** బిల్లులు చెల్లుంచాలని ముందస్తు సమాచారం మాకు ఏమి అందలేదని కాలికబర్ ప్రాంతానికి చెందిన అనిల్ తెలిపారు. పాతనగరంలో సుమారు 1000కి పైగా చిన్న పెద్ద సెలూన్‌లు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఆర్థిక భారం పెరగనుంది. బలహీన వర్గాల వారికి ఆర్థిక తోడ్పాటు అందించాల్సిన ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో నష్టాలను కలగజేస్తుందని అనిల్ అభిప్రాయపడ్డారు.

## కేంద్ర ప్రభుత్వ కులగణన నిర్ణయం చారిత్రాత్మకం



ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న డాక్టర్ గౌతమ్ రావు, కార్పొరేటర్ అమృత, ఆనంద్ గౌడ్, వినోద్ యాదవ్

కాచిగూడ: మే 3: జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్ననిర్ణయం చారిత్రాత్మకమైనదని సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు అన్నారు. కులగణనను నిర్ణయాన్ని కేబినెట్ ఆమోదించినందుకు ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు సి.వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్లకుంట కార్పొరేటర్ అమృత, ఆనంద్ గౌడ్, అజయ్ కుమా ర్, కృష్ణ గౌడ్, అచ్చిని రమేష్, అశ్విన్ పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఇన్‌స్పెక్టర్లు



మెహిదీపట్నం: మే 3 : నగరంలో ఇటీవల జరిగిన పోలీ సు ఇన్స్పెక్టర్ల బదిలీలలో భాగంగా మాసబ్ ట్యాంక్, నాంపల్లి, ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు బదిలీపై వెళ్లారు. శనివారం మాసబ్ ట్యాంక్ ఇన్స్పెక్టర్‌గా ప్రవీణ్ కుమార్, నాంపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గా నారాయణరెడ్డి, ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌గాఎన్. ఆనంద్‌లు బాధ్యతలు చేపట్టారు.

## సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్‌గా ..



కె.నరసింహ

జియాగూడ: మే 3 : సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా కె.నరసింహ ఇటీవలే బాధ్యతలు చేపట్టారు. శనివారం ఆయన మాట్లాడుతూ సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తామన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

## రేపటి నుంచి రైతులకు అవగాహన సదస్సులు

శంషాబాద్ రూరల్, మే 3 : మండలంలోని వివిధ గ్రామాల రైతులకు వానకాలంలో సాగుచేసే పంటలపై ఈ నెల 5 నుంచి ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శ్వేత తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. మండలంలోని వివిధ గ్రామాలలోని రైతులకు వ్యవసాయ, అనుబంధ పంటలసాగుపై వ్యవసాయశాఖ, జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు ఆయా గ్రామాల రైతులు పాల్గొని అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ నెల 5న కొత్వాల్ గూడ,6న హమిదుల్లానగర్, 12న పోశెట్టిగూడ, 13న కవేలిగూడ, 19న నర్కూడ, 20న రషీద్‌గూడ, 26న రామంజాపూర్, 27న చిన్నగోల్కొండ, జూన్3న సంఘీగూడ, 4న కాచారం, 9న రాయన్నగూడ, 10న శంకరాపూర్ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

# తెలంగాణ సినిమా రంగం బందీ



అబివాదం చేస్తున్న తెలంగాణ సినీమా వేదిక ప్రతినిధులు

రవీంద్రభారతి, మే3 : ఆంధ్ర సినిమా వ్యాపారుల గుప్పిట్లో మన తెలంగాణ సినిమా రంగం నేటికి బందించబడి ఉందని తెలంగాణ సినిమా వేదిక (టీసీవీ)ప్రతినిధులు అన్నారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ సినిమా వేదిక గౌరవ సలహాదారుడు తుమ్మల ప్రభుల్ రాంరెడ్డి, కన్వీనర్ లారా,కోకన్వీనర్ మోహన్ బైరాగిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుల్ రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డ తెలంగాణ యువతకు సినీమా అవకాశాలు రావడంలేదని, ఆంధ్ర పెద్దలు దయ తలిస్తే ఒక్కరికో ఇద్దరికో అవకాశాలు వస్తున్నాయని, వాళ్లను కూడా వేళ్ల మీద లెక్కబెట్టవచ్చునన్నారు. తెలంగాణ యువత ప్రదాన అర్టిస్టులుగా ఎందుకుఎదగడంలేదన్నారు.సినిమా రంగంలో ఉమ్మడి విభజన వెంటనే జరుగాలి. మన సినీమా మన వాట ఎంతో వెంటనే ప్రకటించాలన్నారు.

## మాతృ దేవోభవ కూచిపూడి నృత్యరూపకం



ఉషాగాయత్రిని సన్మానిస్తున్న శిష్యబృందం

రవీంద్రభారతి,మే3ః పురస్కారాల గ్రహిత డా.ముద్దాళి ఉసాగాయత్రి జన్మదినోత్సవాన్ని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి విచ్చేసి మాట్లాడుతూ నాట్యం ద్యానం అన్నారు. క్రమశిక్షణ ఏకగ్రత నాట్య సాధనతో వస్తాయన్నారు. ఉషాగాయత్రి ఆరు దశాబ్దాలుగా నాట్య కళకే అంకితమైన తన గురువు వద్దనే నేర్చుకున్న కళను తదుపరి కాలంలో వందల మందికి శిక్షణ ఇవ్వడం గర్వకారణమన్నారు. ఉషాగాయత్రి శిష్యబృందం ఆమెను గురు సత్కారం చేశారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

గోల్నాక, మే 3: గోల్నాక శంకర్ నగర్ ప్రభుత్వ కాలేజీ వసతి గృహంలో శ్రీనివాసన్ మునిస్వామి రాధా అద్దంకి ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను శనివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఆశన్న, బీజేపీ నాయకులు మూల రవీందర్ గౌడ్, బాబు, లంకల దీపక్ రెడ్డి గారు, డాక్టర్ ఎన్ గౌతమ్ రావు, ఎస్. శ్రీధర్ గౌడ్, ఏడెల్లి అజయ్ కుమార్, కేసరి నర్సింగరావు యాదవ్, ఎస్ రాజేష్, బి. ఈశ్వర్ రావు, ప్రశాంత్ దుబే, రమేష్, కె. రవీందర్, కృష్ణంరాజు, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గోల్నాక ప్రభుత్వ వసతి గృహంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి


## రన్నరప్‌గా వివేక్ సింగ్



వివేక్ సింగ్‌ను అభినందిస్తున్న కన్నన్,అజయ్ సింగ్

కాచిగూడ, మే 3: దక్షిణ జోన్ టెన్ పిన్ బౌలింగ్ టోర్నమెంట్లో హైదరాబాద్‌కు చెందిన యువకుడు వీఎస్ వివేక్ సింగ్ రన్నరప్‌గా నిలిచాడని తెలంగాణ టెన్ పిన్ బౌలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి తెలిపారు. విజేతలుగా ఈ టోర్నమెంట్ లో విజేతలుగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన కిషన్.ఆర్, ఇతిషా సిసోడియా విజేతలుగా నిలిచారని పేర్కొన్నారు. ఏప్రిల్ 28 నుంచి మే 1 వరకు బెంగళూరులో నిర్వహించిన పురుషుల విభాగం ఫైనల్‌లో కర్ణాటక మొదటి స్థానంలో నిలువగా, వివేక్ సింగ్ (తెలంగాణ) యువకుడు ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్ లో కేవలం 5 పిన్స్ తేడాతో విజయం సాధించాడని తెలిపారు. ఈ సందర్భంగా రన్నరప్‌గా నిలిచిన వివేక్ సింగ్‌ను కర్ణాటక రాష్ట్ర టెన్ పిన్ బౌలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.కన్నన్, టెన్ పిన్ బౌలింగ్ ఫెడరేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ అజయ్ సింగ్, తదితరులు అభినందించి సత్కరించారు.

## రామారావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే



కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని కార్వాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. శనివారం టోలిచౌకి ఎమ్మెల్యే కార్యాలయం వద్ద శ్రమ శక్తి అవార్డు గ్రహీత పి రామారావును ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ సన్మానించారు. నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

– మెహదీపట్నం మే 3

## చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం

కాచిగూడ, మే 3: ఆరెకటిక సూర్యవంశీ సంగ్ ఇసామీయా బజార్ పేరుతో కోక పేటలోని ఆరె కటిక ట్రస్ట్ సభ్యులు ఎన్నికలు నిర్వహిస్తే చట్టారీత్యా చర్యలు తీసుకుంటామని ఆరెకటిక సంఘ్ ఇసామీయాబజార్ అధ్యక్షుడు హెచ్.రమేష్ కుమార్ హెచ్చరించారు. శనివారం నింబోలిఅడ్డలోని ఏకే భవన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2001 సంవత్సరంలో ఆరె కటిక సూర్య వంశీ సంగ్ ఇస్సామీయాబజార్ పేరుతో స్థాపించినట్లు పేర్కొన్నారు. మా సంఘం 6233/2001 రిజిస్టర్ నంబర్ ప్రచురించి నేడు కోకాపేట ఆరె కటిక ట్రస్ట్ సభ్యులు ఎన్నికలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆ సంఘ సభ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాచిగూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నేడు నిర్వహించే ఎన్నికలను విరమించుకోవాలని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్.చంద్రశేఖర్, సాయి సచితానంద్, బి.శంకర్, శ్యాంసుందర్, సతీష్, రఘునాథ్, జ్ఞానేందర్, రామ్మోహన్, రాజు, హరి నారాయణ పాల్గొన్నారు.